## క్లుప్తంగా

### 5 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

రాజవొమ్మంగి : మండలంలో ఈనెల 5వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహించనున్నట్టు స్థానిక ఎంపీడీవో విజయ రంగారావు తెలిపారు. 5న రాజవొమ్మంగి–2 విలేజ్ క్లినిక్, 9న అమీనాబాద్, 19న తంటికొండ, 21న వాతంగి, ఫిబ్రవరి 2న బడదనాంపల్లి, 6న వంచంగి, 13న గడుఓకుర్తి, 20న దూసరపాము, 27న శరభవరం, మార్చి 3న లోదొడ్డి, 12న చికిలింత, 19న కింద్ర, 26న చెరకుంపాలెంలలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

### 7 నుంచి సామాజిక పింఛన్ల పంపిణీ

అడ్డతీగల: రూ.3 వేలకు పెరిగిన సామాజిక పింఛన్ల నగదును మండలంలో ఈనెల 7 నుంచి పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. సచివాలయాల పరిధిలోని గ్రామవలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు నగదు అందజేస్తామన్నారు.

### సురక్షిత నీటి సరఫరా ప్రభుత్వ లక్ష్యం



కుళాయిని ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: ప్రతి గ్రామంలో ఇంటింటికీ కుళాయిని ఏర్పాటు, చేసి సురక్షితమైన నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. రూ.4లక్షల వ్యయంతో వెలగలపాలెం పంచాయతీ శీకాయపాలెంలో ఏర్పాటు చేసిన కుళాయిలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్‌లో పలు గ్రామాలకు కుళాయిలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరువాడ రత్నకుమారి, ఎంపీటీసీ లోకుల సోమాగాంధీ, శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు పాల్గొన్నారు.

### సక్రమంగా బియ్యం పంపిణీ



హుకుంపేటలో రేషన్ పంపిణీని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

హుకుంపేట: ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని స్థానిక తహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే నేరుగా తనకు సమాచారం అందించాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో కొండబాబు పాల్గొన్నారు.

### అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



అక్షింతలతో మత్స్యరాజు తదితరులు

జి.మాడుగుల: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని గాంధీనగరంలో మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా పరియోజన కన్వీనర్ మత్స్యరాస మత్స్యరాజు పంపిణీ చేశారు. మండలంలో ప్రతి పంచాయతీకి అక్షింతలు చేరవేసినట్టు ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ అక్షింతలు అందజేస్తామని ఆయన తెలిపారు.

### డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

చింతూరు: ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ని డీఎఫ్‌వో పుష్పసౌజన్య మంగళవారం చింతూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీలో అటవీ చట్టాలు, విధుల గురించి ఎన్నో విషయాలు ఉన్నాయని, ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు తిమ్మ సాయివెంకటరమణ, జోనల్ సెక్రటరీ చిన్నబిక్షం, రాధ, రాజశేఖర్, సుబ్బయ్య పాల్గొన్నారు.



# 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో ఇంటి ముంగిటకే వైద్యం



చూచిరేవులగూడెంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య



అంతాడలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య

కూనవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ విడతలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య తెలిపారు. చూచిరేవులగూడెం సచివాలయం పరిధిలోమంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ తెల్లం నిరోషా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు పైబడిన వారు, మోకాళ్లనొప్పులు, బీపీ, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలతో బాధపడే వారి కోసం ప్రభుత్వం ఇంటి ముందుకే వైద్య సదుపాయం తెచ్చిందన్నారు. ఈశిబిరాల్లో వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రజలు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మందులను తీసుకు వెళ్ళే కిట్లను(సంచులను) రోగులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ శేశిరెడ్డి, జనరల్ సర్జన్ మురళి, పీహెచ్‌సీ డాక్టర్లు కె.సునీల్ కుమార్, రాజీవ్, సచివాలయం కన్వీనర్ ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎటపాకలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

### ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వీఆర్‌పురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆర్.ఫణీంద్రరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 5వ తేదీ నుంచి మండలంలో ఈ వైద్య శిబిరాలు ప్రారభమవుతాయని పేర్కొన్నారు. 5న చినమట్టపల్లి, 19న ములకనపల్లి సచివాలయాల్లో ఈ వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 2న పెద మట్టపల్లి, 16న రాజుపేట, మార్చి 1న రామవరం, 15న వడ్డిగూడెం సచివాలయాల్లో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

### ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

కొయ్యూరు: ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. అంతాడలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, సర్పంచ్ చంద్రరావు, రేగటి మునిలినాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రీమెల గంగాధర్, వైద్యనిపుణులు సుధా శారదా పాల్గొన్నారు.

ఎటపాక: జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాక కామేశ్వరి కోరారు. నెల్లిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎటపాక సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎంపీపీ, సర్పంచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు ప్రత్యూష్, సాయికిషోర్, శశికళ, విష్ణుప్రియ, సచివాలయ కన్వీనర్ కురినాల వెంకట్ పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పథకాల మంజూరు

హుకుంపేట: రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పథకాలు మంజూరు చేస్తోందని జెడ్పీటీసీ మత్స్యలింగం తెలిపారు. ములియపుట్టులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి భూషణ్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్.కొండలరావు, నాయకులు చిన్నబ్బి, మురళి, జన్ని సింహాచలం, రాజారావు, సర్పంచ్ సబ్బరి చంటమ్మ తదితరులు పాల్గొన్నారు.



ములియపుట్టులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు

### ప్రజా సంక్షేమమే లక్ష్యం

జి.మాడుగుల: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ పలు పథకాలు అమలు చేస్తున్నారని బీజేపీ నాయకురాలు కురుసా పార్వతమ్మ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించిన అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గ్రామాల్లో తమ పార్టీకి ప్రజాదరణ ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీజేపీ జోనల్ ఇన్‌ఛార్జి లకే భాస్కర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాలపాత్రుడు, మండల బీజేపీ అధ్యక్షుడు సలుగు సతీష్‌పడాల్, సోషల్ మీడియా కో–కన్వీనర్ సాగిన చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శిలు రేగం మత్స్యలింగం, బి.నూకరాజు పాల్గొన్నారు.

# పశు వ్యాధుల పట్ల అప్రమత్తం



జన్నేరు గ్రామంలో పశువుకు గాలి కుంటువ్యాధి నిరోధక టీకాలను వేస్తున్న పశువైద్య సిబ్బంది



బర్రిమామిడిలో పశువుకు టీకా వేస్తున్న జెడ్పీటీసీ బేబీరత్నం



గడబ గల్లుంగులో పశువులకు టీకాలు వేస్తున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది

జి.మాడుగుల: పశువ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి ఎస్.పి. సృజనకుమారి, బందవీధి పశువుల ఆస్పత్రి డాక్టర్ కె.కుసుమ ప్రియదర్శిని తెలిపారు. మండలంలో జి.మాడుగుల పంచాయతీ పెదలంక, కె.కోడాపల్లి పంచాయతీ జన్నేరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్యశిబిరాలు నిర్వహించారు. జన్నేరులో పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ మాతె చిలకమ్మ ప్రారంభించారు. ఈ శిబిరాల్లో 100 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ నెల 31వరకు పశువులకు టీకాలు వేయనున్నట్టు పశువైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌ఏలు ప్రశాంత్, సాయిరాం, రఘునాథ్, వెంకట్, నవీన్ సుబ్రహ్మణ్యం, మురళి, దినేష్, రమణమూర్తి,జెవీవో భాస్కరరావు, ఓఎస్‌లు మత్స్యలింగం, రాజు పాల్గొన్నారు.

### నెల రోజుల పాటు టీకాల కార్యక్రమం

పాడేరు : జాతీయ సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జిల్లాలోని 22 మండలాల్లో నెలరోజుల పాటు నిర్వహించనున్నట్టు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సీహెచ్. నర్సింహులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 7,12,819 ఆవులు, గేదెలకు ఈ టీకాలు వేయనున్నట్టు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6.30 గంటలకు టీకాల కార్యక్రమం ప్రారంభించాలని, కోల్డ్ చైన్ విధానం పాటించాలని సిబ్బందికి సూచించారు. టీకాల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.

### పశువుల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

గంగవరం : పాడి పశువుల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జెడ్పీటీసీ సభ్యురాలు గొల్లపల్లి బేబీరత్నం తెలిపారు. బర్రిమామిడిలో మంగళవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పాడిపశువుల సంరక్షణకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు. నెల్లిపూడి గ్రామీణ పశువైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పి.అప్పన్న బాబు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది అనంత లక్ష్మి, రాజు, పశు సంవర్ధకశాఖ సహాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కీర్తన రైతులు పాల్గొన్నారు.



జడ్డంగిలో పశువుకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది



పోలిపుట్టులో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ: మండలంలోని కురిడి పంచాయతీ గడబ గల్లుంగు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించి, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి రాజశ్రీ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలను ప్రతి పశువుకు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది సుబ్బారావు, త్రినాథ్‌రావు, మనోజ్, రాజు, జి.మహేష్ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పశువుల ఆస్పత్రి పరిధిలోని జడ్డంగి, అమీనాబాద్, ఎ.వణకరాయి గ్రామాల్లో 215 తెల్లజాతి, నల్లజాతి పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేసినట్టు పశువైద్యాధికారి తరుణ్ తెలిపారు. సిబ్బంది లక్ష్మణరావు, రమణ, వీరబాబు, వెంకటేష్ పాల్గొన్నారు. లాగరాయి గ్రామంలో 102 పశువులకు టీకాలు వేసినట్టు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గణలక్ష్మి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ బొడ్డు వెంకటరమణ, సిబ్బంది కిషోర్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ఎం.సౌజన్యదేవి తెలిపారు. మండలంలోని జోలాపుట్టు పంచాయతీ పోలిపుట్టు, జర్జుల పంచాయతీ బరేంగుల, ఏనుగురాయి పంచాయతీ గాదేలబురుగు గ్రామాల్లో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మొదలైంది. 241 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ టీకాల కార్యక్రమం ఈ నెల 31వ తేదీ వరకు మండలంలో జరుగుతుందని, రైతులందరూ తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రఘునాథ్,వెంకట్,బుద్ధు, రామ్‌నాయుడు,ఈశ్వరమ్మ,రాజు,రమేష్,మన్మథ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

మునగపాక : ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు కోరారు. మూలపేటలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఆయన కార్డులు అందజేశారు. ఆయుష్మాన్ భారత్ కార్డున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా రక్షణ ఉంటుందన్నారు.

కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవళిక, ఉప సర్పంచ్ దేవీచంద్ర, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉపమాక వేంకటేశ్వర స్వామి రాజాధి రాజ వాహనంపై ఊరేగారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు నిత్యాభిషేకాలు అర్చన లు నిర్వహించారు. రాజాధి రాజ వాహనంలో స్వామివారిని, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి తిరువీధి సేవ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో తిరుప్పావై వ్రతంలోను ఉన్ద మదగలిత్తన్ ఓడాద తొళ్ళలైయ్యిన్ 18వ పాశురాన్ని విన్నపం చేశారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు.

### రోడ్లకు మరమ్మతులు చేయాలి



పాడైన రోడ్డును చూపుతున్న జెడ్పీటీసీ గంగరాజు

అనంతగిరి: మండలంలోని దేవరాపల్లి నుంచి కివర్ల, డముకు నుంచి పైనంపాడు వరకు తారురోడ్లు ధ్వంసమయ్యాయని, వాటికి మరమ్మతులు చేయాలని జెడ్పీటీసీ గంగరాజు బుధవారం తెలిపారు. జియో, బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్ సంస్థలు కేబుళ్ల ఏర్పాటుకు రోడ్లను ఆనుకుని తవ్వకాలు చేపట్టడంతో రహదారులు ధ్వంసమయ్యాయని, వాటికి మరమ్మతులు చేయాలని కలెక్టర్ సుమీత్‌కుమార్ కోరానని జెడ్పీటీసీ తెలిపారు.

### వామనావతారంలో వేంకటేశుడు

కొత్తకోట: స్థానిక గవరపేటలో ఉన్న వేంకటేశ్వరస్వామి మంగళవారం భక్తులకు వామనావతారంలో దర్శనమిచ్చారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా విష్ణుమూర్తి దశావతారాల్లో ఒకటైన వామనావతారంలో స్వామివారిని అలంకరించి పూజలు చేశారు. తిరుప్పావై పాశుర విన్నపం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

## రాజవొమ్మంగిలో పింఛన్ల పంపిణీ రేపు



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ రంగారావు

రాజవొమ్మంగి: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌లు ఈ నెల 4వ తేదీన రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో విజయ రంగారావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ నగదును రూ.3000 కు పెంచినట్టు చెప్పారు. ఆ నగదును లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పీఎం జన్‌మన్ పథకం అమలుకు మండలంలోని పీవీటీజీలు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో కొండరెడ్డి, గదబ, కోదు సామాజిక వర్గాలకు చెందిన వారు ఎంత మంది నివసిస్తున్నారో పూర్తి డేటా ఇవ్వాలన్నారు. జగనన్న సురక్ష సర్వే 4వ తేదీ సాయంత్రానికి పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు.

## ఉత్సాహంగా పిక్‌నిక్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

చింతపల్లిరూరల్: స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలికలఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులు పిక్‌నిక్ ఉల్లాసంగా జరిగింది. విద్యార్థినులు నృత్యాలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, హెచ్‌ఎం జేపీ కొండలరావు, హెచ్‌డబ్ల్యూవో నూకరత్నం, బాలురు ఆశ్రమ పాఠశాల 1,2 ప్రధానోపాధ్యాయులు సాగిన రామరాజు పడాల్,పండన్న,హెచ్‌డబ్లూవో సాంబశివరావు, గణేశ్వరరావు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఈవీఎంలపై అవగాన



రాజవొమ్మంగికి తీసుకొచ్చిన ఈవీఎం

రాజవొమ్మంగి: ప్రతి పోలింగ్ కేంద్రంలో గురువారం నుంచి ఈవీఎంలను ప్రదర్శించి, ఓటు వేయడంపై అవగాహన కల్పించనున్నట్టు స్థానిక తహసీల్దార్ వై.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆరు రోజుల పాటు అవగహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. మొదటి రోజు రాజవొమ్మంగి, బడదనాంపల్లి, అమ్మిరేఖల గ్రామాల్లో అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. అనంతరం మొబైల్ టీం మండలంలోని 52 పోలింగ్ బూత్‌లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని, ప్రజలు పాల్గొని ఈవీఎంలపై సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి

చింతపల్లిరూరల్: చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2007 నుంచి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం మంగళవారం కళాశాలలో జరిగింది. చాలాకాలం తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పిన్సిపాల్ ఎం.శ్రీనివాస పాత్రుడు, వైస్ ప్రిన్సిపాల్ వి.రమణ ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేయడానికి పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ ప్రణాళిక అమలు పరచడానికి అల్యూమిని అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.కృష్ణ పడాల్,గడుతూరి జయరాం, రవీంద్రబాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఆర్వీనగర్ పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి

గూడెంకొత్తవీధి: గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించాలని స్థానిక ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. మంగళవారం ఆమె ఆర్వీనగర్‌లోని గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీటీసీ నాగమణి, వైస్‌సర్పంచ్ రాంబాబు, నాయకులు అరుణ్ వెంకట్, కృప పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో మారేడుమిల్లి విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

రంపచోడవరం : ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలల అండర్ – 17 జోనల్ స్థాయి పోటీల్లో జోన్ – 2 నుంచి మారేడుమిల్లి ఏపీఆర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవేణి తెలిపారు. గత నెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు పశ్చిమ గోదావరి జిల్లా జీలుగుమిల్లి గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. పదోతరగతి విద్యార్థి సాదల సాయికుమార్ షాట్ పుట్‌లో ప్రథమ, వంద మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ, ఆర్చరీలో తృతీయ బహుమతులు సాధించాడు. మరో పదో తరగతి విద్యార్థి కత్తుల విష్ణు ప్రభాకర్ రెడ్డి జావెలిన్ త్రోలో తృతీయ బహుమతి సాధించాడు. వాలీబాల్ పోటీలో జర్తా దేవయ్య టీమ్ ప్రథమ బహుమతి, కబడ్డీలో బొద్దెల చరణ్ టీమ్ ద్వితీయ బహుమతి సాధించాయి. క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్ జి.రత్న శ్రీ, పీడీ సత్యనారాయణ, పీఈటీ అబ్బాయి రెడ్డి తదితరులు అభినందించారు.

## 6న శ్రీ నృసింహ దీక్షల విరమణ

- ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం
- దీక్షాధారులకు దేవస్థానం బస్సుల్లో ఉచిత ప్రయాణం, భోజనం వసతి

సింహాచలం: సింహగిరిపై ఈ నెల 6న శ్రీ నృసింహ దీక్షల విరమణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సంబంధిత ఏర్పాట్లపై మంగళవారం దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, వైదికులు, అధికారులతో ఈవో చర్చించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 41 రోజుల మండల దీక్ష, 32 రెండు రోజుల దీక్ష తీసుకున్న వారంతా ఈ నెల 6న దీక్ష విరమింపజేయాలని సూచించారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని.. ఆ సమయానికి దీక్షాధారులంతా సింహగిరికి చేరుకోవాలని సూచించారు. దీక్షాధారులకు 6న కొండదిగువ నుంచి సింహగిరికి, సింహగిరి నుంచి కొండ దిగువకి దేవస్థానం బస్సులో ఉచితంగా అనుమతిస్తామన్నారు. దీక్ష విరమణ అనంతరం ఉచితంగా స్వామి దర్శనం కల్పించి.. అన్న ప్రసాద విభాగంలో భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. దూర ప్రాంతాల 5వ తేదీ రాత్రికే చేరుకునే వారికి వసతి, భోజన సదుపాయం ఉచితంగా కల్పిస్తామన్నారు. దీక్షాధారులంతా ఈ విషయాలను గమనించాలని కోరారు. దేవస్థానం ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, డీఈ నాగేశ్వరరావు, ఏఈవో భ్రమరాంబ, సూపరింటెండెంట్ వెంకటరమణ, పీఆర్వో నాయుడు పాల్గొన్నారు.